బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలి

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హనుమాన్ మాలధారులు

సుభాష్‌నగర్, మార్చి 8 : బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతూ సాధన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వినాయక్‌నగర్‌లోని హనుమాన్ జంక్షన్ వద్ద శనివారం అవగాహన కల్పించారు. సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ మధుసూదన్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. హనుమాన్ మాలధారులు బాల్య వివాహాలను నిరోధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గురుస్వామి నాగభూషణం, గంగాధర్, శ్రీశైలం, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సత్యసాయి భక్తుల బైక్‌ర్యాలీ

ధర్పల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సత్యసాయి భక్తులు

ధర్పల్లి, మార్చి 8 : సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ యువజన పర్తి యాత్ర పురస్కరించుకుని మండలంలో శనివారం యువజన బైక్ ర్యాలీ చేపట్టారు. రేకులపల్లి నుంచి దుబ్బాక, ధర్పల్లి, సీతాయిపేట్, వాడి, హోన్నాజీపేట్ గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత భక్తి మార్గంలో నడవడంతోపాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సంస్థ సభ్యులు కోరారు. కార్యక్రమంలో సంస్థ మండల కన్వీనర్ శ్రీనివాస్, స్వామి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ధర్పలిల్లో ఆరోగ్య మేళా

ధర్పల్లి, మార్చి 8 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శనివారం ఆరోగ్య మేళా నిర్వహించారు. జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రత్యేక వైద్యురాలు సుభంగీ, చర్మవ్యాధి నిపుణుడు నరేశ్‌కుమార్ రోగులను పరీక్షించి, పలు సూచనలు చేశారు. మండలకేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి స్త్రీ సంబంధిత రోగులు 61, చర్మవ్యాధి సంబంధిత వ్యాధులు రోగులు 37, సాధారణ రోగులు 56 మంది హాజరు కాగా.. అవసరమున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించారు. వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు మౌనిక, సిబ్బంది కృష్ణ, మురళి, సంతోష్, వాజిద్, నవీన్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కోటగిరి పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకురాలిని సన్మానిస్తున్న మోక్షిత్ ఇంటిగ్రేటెడ్ యూత్ సొసైటీ ప్రతినిధులు

రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న పోలీసులు

వర్నిలో గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేస్తున్న అతిథులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 8 : జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు.

కోటగిరి పాలిటెక్నికల్ కళాశాలలో మహిళా అధ్యాపకులను మోక్షిత్ ఇంటిగ్రేటెడ్ యూత్ సొసైటీ- బోధన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రుద్రూర్ మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న, కోటగిరి ఎస్సై సందీప్ సన్మానించారు. వర్ని మండలకేంద్రంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీపీలో పనిచేసే మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. నగరంలోని కిషన్‌గంజ్‌లో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆకాశవాణి ఎఫ్ఎం మహిళా వ్యాఖ్యాతలను వాసవి క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. డిచ్‌పల్లిలోని టీయూలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్ (ఏబీఆర్ఎస్ఎం) ఆధ్వర్యం లో రాణి అహల్యాబాయి హోల్కర్ జయంతిని టీయూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యవక్తగా ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కమ్యూనికేషన్ విభాగం సహ ఆచార్యుడు డాక్టర్ కె.రాజారాం మాట్లాడారు. జిల్లాకేంద్రంలోని ద్వారకానగర్‌లో పీవోడబ్ల్యూ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో వైద్యులు కేక్ కట్ చేశారు. కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్ గ్రామ పంచాయతీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, పలు రంగాల్లో పనిచేస్తున్న మహిళలను సన్మానించారు. కోనా సముంద

ఉద్యోగినులకు సత్కారాలు

నవీపేటలో మహిళలను అభినందిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ముప్కాల్‌లో మహిళలను సన్మానిస్తున్న ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది

ఏర్గట్ల మండలం తొర్తిలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

బోధన్/నవీపేట, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. బోధన్‌లో అధికారికంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పలు రంగాల్లో పనిచేస్తున్న మహిళలను ఆయన సన్మానించారు. పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. నవీపేటలో పలువురు మహిళలను సత్కరించారు. బోధన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, బోధన్ తహసీల్దార్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాశవాణి ఎఫ్ఎం మహిళా వ్యాఖ్యాతలను సన్మానిస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పీవోడబ్ల్యూ జిల్లా కమిటీ నాయకులు

హాసాకొత్తూర్‌లో మహిళలను సన్మానిస్తున్న గ్రామస్తులు

'అటవీ శాఖ అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు'

ధర్పల్లి, మార్చి 8 : మండలంలోని డీబీ తండా భూ వ్యవహారంలో ఇందల్వాయి అటవీ అధికారులపై ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఎస్సై జాడి రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కొన్ని పత్రికల్లో అసత్యపు వార్తలు ప్రచురించారని పేర్కొన్నారు. ఈనెల 4న డీబీ తండాకు చెందిన పీర్యా ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు వచ్చింది వాస్తవమేనని, కానీ అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని తెలిపారు.

జిల్లా స్థాయి క్రీడాపోటీల కరపత్రాల ఆవిష్కరణ

ధర్పల్లి, మార్చి 8 : భగత్‌సింగ్ 94 వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఈనెల 22, 23న జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బాలయ్య తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో శనివారం ఆయన ఆవిష్కరించారు. యువత భగత్‌సింగ్ చూపిన బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్, పీవైఎల్ నాయకులు భూమేశ్, ఎల్లయ్య, సంజీవ్, ప్రశాంత్, గంగాధర్, మోహన్, కారల్‌మార్క్స్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుగా కాంగ్రెస్ పార్టీ..

- నవోదయ ఏర్పాటుకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అడ్డుపడుతున్నాడు
- ఎంపీ ధర్మపురి అర్వింద్

వినాయక్‌నగర్, మార్చి 8 : జిల్లా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అడ్డుగా ఉన్నదని, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న నవోదయ విద్యాలయాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అడ్డుకున్నారని ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. జిల్లాకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎంపీ మాట్లాడారు. రూ.100 కోట్లతో ఏర్పాటు చేసే నవోదయ విద్యాలయానికి కేంద్రం అమోదం తెలిపిందని, జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్ గ్రామపరిధిలో విద్యాలయం ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని సైతం చూశారని తెలిపారు. అయితే ఆ స్థలాన్ని కాదని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రైవేట్ ఆస్తిని నిజాంషుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని నవోదయ విద్యాలయానికి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరవకుండా చేసి, సొంతంగా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకునేందుకు ఎమ్మెల్యే యత్నిస్తున్నారని ఎంపీ విమర్శించారు. అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ అధ్యక్షుడు దినేశ్ కులాచారి, నాయకులు పాల్గొన్నారు.

అర్వింద్.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకో..

- నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

ఖలీల్‌వాడి, మార్చి 8 : ఎంపీ అర్వింద్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని, నోరు అదుపులో పెట్టుకోవాలని నుడా మాజీ చైర్మన్ చామకూర ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమెన్స్ కాలేజీని కల్వకుంట్ల కవిత ఎంపీగా ఉన్న సమయంలో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, అభివృద్ధి చేసేందుకు యత్నించారని తెలిపారు. కానీ అర్వింద్ కాలేజీ ల్యాండ్ కబ్జా అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ అర్వింద్ పాలన చూస్తుంటే ప్రజలకు కలియుగం గుర్తుకొస్తున్నదని, రెండుసార్లు గెలిచినా.. వక్రబుద్ధి మారడం లేదని పేర్కొన్నారు.

BEFORE THE HONBLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ARB No.305 of 2024

Between:
M/s. Savithra Chit fund Pvt Ltd. Nizamabad
Represented by its foreman Mr.Y.Sudarshan
... Disputant
And
CHANDARI SANTHOSH & OTHERS
.... Opponents

To,
Opp No.5 Sreeram Manish S/o. S.Rajendar, Aged about 29 Yrs, Occ: Leasing Prop. M/s. MNR Hospital, Opp: Amrutha Hospital, Khaleelwadi, Nizamabad R/o. Qr.No.G-4, Laxmi Apartment, Near Kakatiya College Road, Pragathi Nagar, Nizamabad.
The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 26-03-2025 at 11.00 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.
// By Order of the Deputy Registrar of Chits/ Arbitrator //
Sd/- Deputy Registrar of Chits/ Arbitrator
Kavitha Complex, Nizamabad.

BEFORE THE HONBLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ARB No.304 of 2024

Between:
M/s. Savithra Chit fund Pvt Ltd. Nizamabad
Represented by its foreman Mr.Y.Sudarshan
... Disputant
And
SANGEWAR SAINATH & OTHERS
.... Opponents

To,
Opp No.2 Raekunta Devadas S/o. R.Suryakanth, Aged about 49 Yrs, Occ: Conductor, TS RTC, Nizamabad I Depot, H.No.8-26/2B, Post & Mdl. Chandur, Dist. Nizamabad.
Opp No.3 Gorentwar Sai Kumar S/o. G.Shankar, Aged about 34 Yrs, Occ: Prop. M/s. Santosh Fancy Stores, near J.B. Mangaram Shop Inside lane, Near Trafic Signal, Devi Road, Nizamabad. R/o. H.No.6-18-216, Old N.G.O's Colony, B/S Church, Nizamabad.
The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are retruned unserved. Whereas the dispute is posted for your appearance on 26-03-2025 at 11.00 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator Nizamabad on the said date failure of which the Dispute will be heard and decided expartee.
// By Order of the Deputy Registrar of Chits/ Arbitrator //
Sd/- Deputy Registrar of Chits/ Arbitrator
Kavitha Complex, Nizamabad.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
WANTED
★AVR ఇన్‌స్టెంట్ గులాబ్ జామున్ మిక్స్ మరియు సేమియా పాయసం మిక్స్ (2+1) డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు స్త్రీ & పు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 9618154354.
NT-329867

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మాచారెడ్డి, మార్చి 8 : అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను కాకుల గుట్టతండా గ్రామం వద్ద పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. బండరామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి చేశామన్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఆలయంలో వేముల పూజలు

ధర్మోరా గ్రామంలో శ్రీ భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణకర్త అనూప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మోర్తాడ్, మార్చి 8

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

కేబుల్ నోడ్ వైర్ కారణమని కుటుంబీకుల ఆరోపణ

బాబా(ఫైల్)

శక్కర్‌నగర్, మార్చి 8: బోధన్ పట్టణం రాకాసీపేట్‌కు చెందిన సయ్యద్ బాబా (53) శనివారం ఉదయం విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు. కుటుంబీకులు, స్థానికుల కథనం ప్రకారం.. బాబా ఇంటిపై నుంచి కేబుల్ ఆపరేటర్లు కేబుల్ నోడ్‌ను బిగించారు. ఇందులో నుంచి వచ్చే వైర్లలో విద్యుత్ ప్రసరిస్తున్నది. వాటిని తొలగించాలని పలుమార్లు ఆపరేటర్లకు చెప్పామని కుటుంబీకులు తెలిపారు. ఈక్రమంలో శనివారం ఉదయం డాబాపై బట్టలు ఆరవేస్తుండగా బాక్స్ నుంచి విద్యుత్ సరఫరా రావడంతో బాబా షాక్‌కు గురయ్యాడు. కుటుంబీకులు దవాఖానకు తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుమారుడు సయ్యద్ అద్నాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

మోర్తాడ్, మార్చి8: నిత్యం ఏదోఒక ప్రదేశంలో మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు జమున పిలుపునిచ్చారు. మహిళాదినోత్సవం సందర్భంగా మోర్తాడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు తమ హక్కులను సాధించే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. కిషన్, సువర్ణ, పద్మ, మమత, రజిత, కవిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో

కేసుల సత్వర పరిష్కారం

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా

ఆర్మూర్‌టౌన్, మార్చి8: ఆర్మూర్ పట్టణంలోని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలు నసీం సుల్తానా, దీప్తి సమక్షంలో పలు కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విలేకరి కుటుంబానికి

జడ్పీ మాజీ చైర్మన్ పరామర్శ

మాక్లూర్, మార్చి 8: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన విలేకరి రొడ్డ సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. బాధిత కుటుంబాన్ని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శనివారం పరామర్శించారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు విఠల్‌రావు, అంజయ్య, శేఖర్‌రావు ఉన్నారు.

లయన్స్ కంటి దవాఖాన సేవలు అభినందనీయం

బోధన్ లయన్స్ కంటి దవాఖానలో ఆరోగ్య శ్రీ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- దవాఖానలో ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభం

బోధన్, మార్చి 8: బోధన్ లయన్స్ కంటి దవాఖాన సేవలు అభినందనీయమని, రెండున్నర దశాబ్దాలుగా దవాఖానలో అందిస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని రాజీవ్ ఆరోగ్య శ్రీ సేవలను ప్రారంభిస్తున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రాకాసిపేట్‌లో ఉన్న లయన్స్ కంటి దవాఖానలో ఆరోగ్య శ్రీ సేవలతోపాటు వాటర్ ప్లాంట్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుతో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. దవాఖానలో ఇటీవల అందుబాటులోకి వచ్చిన మొబైల్ ఐ స్క్రీనింగ్ వ్యాన్‌ను పరిశీలించి, దాని ద్వారా రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లయన్స్ కంటి దవాఖాన ట్రస్ట్ వ్యవస్థాపకుడు బసవేశ్వరరావును అభినందించారు. జనరల్ దవాఖాన నిర్వహణకు కంటి వైద్యశాల పక్కనున్న ప్రభుత్వ కమ్యూనిటీ భవనాన్ని కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, లయన్స్ కంటి దవాఖాన వ్యవస్థాపకుడు, లయన్స్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.బసవేశ్వరరావు, లయన్స్ కంటి దవాఖాన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ టి.నర్సింహారెడ్డి, లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు కొడాలి కిశోర్, కటకం రమేశ్, సీహెచ్ ప్రకాశ్, శశిభూషణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ స్కూల్ కోసం స్థల పరిశీలన..

బోధన్‌లో కొనసాగుతున్న జనరల్ నర్సింగ్ స్కూల్ కోసం భవనాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో కలిసి పట్టణ శివారులో శనివారం స్థలాన్ని పరిశీలించారు. నిజాం షుగర్స్‌కు సంబంధించిన ఈ స్థలం కేటాయింపు కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌కు సుదర్శన్‌రెడ్డి సూచించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మోర్తాడ్‌లో యూసుఫ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

మోర్తాడ్, మార్చి 8: మోర్తాడ్ మండలంలో మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మోర్తాడ్‌లో మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ యూసుఫ్ తల్లి ఇటీవల మరణించగా.. బాధిత కుటుంబ సభ్యులను వేముల పరామర్శించారు. పాలెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు సాయిరెడ్డి అమ్మమ్మ మరణించగా బాధితులను పరామర్శించారు. ఆయనవెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, మాజీ జడ్పీటీసీ బద్దం రవి, సంతోష్, బోగ ఆనంద్, చిన్న రాజేశ్వర్, ఏనుగు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

సమావేశంలో పాల్గొన్న గంగపుత్ర సంఘం బాధ్యులు

ఏర్గట్ల, మార్చి 8: మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామంలో గంగపుత్ర సంఘ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో సంఘం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శివరాత్రి ఊశన్న, ఉపాధ్యక్షుడిగా ఎల్ల అశోక్, కార్యదర్శులుగా తోపారం రాంచందర్, నవీన్, డైరెక్టర్లుగా గణేశ్, అశోక్, శ్రీనివాస్, శంకర్, నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లికొండ నర్సయ్య, ఉట్నూరు బాలయ్య, సాయిలు, పెద్దన్న, ఆల్గోట్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్‌లో వైద్య శిబిరం

రెంజల్‌లో రోగులను పరీక్షిస్తున్న ఆర్థోపెడిక్ సర్జన్ తన్నీరు ప్రసాద్‌రావు

రెంజల్(నవీపేట), మార్చి 8: రెంజల్‌లో ఇండస్ సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తన్నీరు ప్రసాద్‌రావు సుమారు వంద మందిని పరీక్షించారు. సమస్యలు ఉన్నవారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి, తగిన మందులు అందజేశారు. శిబిరం విజయవంతం కావడంతో డాక్టర్ ప్రసాద్‌రావుకు ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువా కప్పి సన్మానించారు.

అపరిశుభ్రతకు నిలయం.. వేల్పూర్ ఎంపీడీఓ కార్యాలయం

వేల్పూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్త

వేల్పూర్, మార్చి 8: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. కార్యాలయ ఆవరణ చుట్టూ చెత్త దర్శనమిస్తుంది. నిత్యం వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చేవారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రతపై ప్రజలకు వివరించే అధికారులు.. తమ కార్యాలయాన్నే ఇలా ఉండితే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవీపేట, మార్చి 8: మండలంలో 43మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అందజేశారు. అంతకు ముందు ఆయన మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, పలువురు మహిళలను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, నాయకులు తాహెర్‌బిన్ హందాన్, శ్రీనివాస్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు రాజేందర్‌కుమార్ గౌడ్, సంగెం శ్రీనివాస్, అంతరెడ్డి రాజిరెడ్డి, భగవాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.